పత్రికాప్రకటన కాకినాడ, ఏప్రిల్ 9, 2018.

ప్రజా సాధికార సర్వేలో భాగంగా చేపట్టిన సర్వే మరియు ఇకెవైసి నమోదులో తూర్పు గోదావరి జిల్లాను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.

సోమవారంనాడు అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని జిల్లా కలక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ ద్వారా గ్రీవెన్స్ రిడ్రస్సల్, రియల్ టైమ్ గవర్నెన్స్, స్కిల్ డెవలప్మెంట్, ముఖ్యమంత్రి హామీలు, బయోమెట్రిక్ అటెండెన్స్, ఓడిఎఫ్, తదితర అంశాల ప్రగతిని సమీక్ష చేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, రామచంద్రపురం శాసన సభ్యులు తోట త్రిమూర్తుల, జిల్లా కలక్టర్కార్తికేయ మిశ్రా, జాయింట్ కలక్టర్ డా. ఎ.మల్లిఖార్జున,రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ వి.విజయరామరాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సాధికార సర్వే సమీక్షలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో నిర్వహించిన ప్రజా సాధికార సర్వే, ఇకెవైసి నమోదు రాష్ట్రంలో మూడు జిల్లాలు ఇతర జిల్లాల కంటే ముందుగా నిర్వహించారని, అందులో తూర్పు గోదావరి జిల్లాలో ఈ సర్వేను వేగవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలక్టర్ను అభినందిస్తూ, రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో తూర్పు గోదావరి జిల్లా విధానాన్ని అవలంభించి, సత్వరమే ప్రజా సాధికార సర్వే, ఇకెవైసి నమోదు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఇంకనూ కొన్ని జిల్లాలలో ఓడిఎఫ్ పూర్తి స్థాయిలో అమలు కావల్సి వుందని, ఈ నెలాఖరునాటికి ఆయా జిల్లాలలోని గ్రామాలలో నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించి, బహిరంగ మల విసర్జన రహిత జిల్లాలుగా ప్రకటించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓడిఎఫ్ గ్రామాలుగా ప్రకటించిన జిల్లాలలో జూన్ 2వ తేదీ నుండి ప్రతీ గ్రామంలో మంజూరైన మరుగుదొడ్లు నిర్మాణం నూరు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యంతో పాటు గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు పౌష్ఠికాహారం అందించడంతో పాటు రక్తహీనతలోపం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రతీ కార్యాలయంలో నూరు శాతం బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలని, ఇ-ఆఫీస్ విధానం ద్వారా ఫైళ్ళను పరిష్కరించాలని, ప్రతీ సబ్జెక్టుకు సంబంధించి ఒక ఫైలును నిర్వహించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో చంద్రన్న పెళ్ళి కానుక పథకాన్ని ఈ నెలలో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు, అలాగే జూన్ 2వ ,తేదీ నుండి అన్న కేంటీన్లను ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )